# ప్రథమ అధ్యక్షత్వ మరియు దర్శించి బోధించు సందేశములు, ఆగస్టు 2012

## ప్రథమ అధ్యక్షత్వ సందేశము, ఆగస్టు 2012

### సేవ చేయుటకు రక్షకుని పిలుపు

**అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ చే**

**అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్**

గణితశాస్త్రము చదివిన వారందరికి సామాన్య విభాజకం అంటే ఏమిటో తెలుసు. కడవరి-దిన పరిశుద్ధుల కొరకు, ఒక సామాన్య విభాజకం ఉన్నది అది మనలను ఒకరితో ఒకరిని కలిసి బంధనము చేయును. ఇక్కడ భూమిమీద దేవుని రాజ్యములో అప్పగింపబడిన వాటిని నెరవేర్చుటకు మనలో ప్రతిఒక్కరు పొందు వ్యక్తిగత పిలుపు ఆ సామాన్య విభాజకం.

మీ వద్దకు పిలుపు వచ్చినప్పుడు మీరు ఎప్పడైనా సణిగారనే అపరాధ భావను కలిగియున్నారా? లేక మన పరలోక తండ్రి ఆయన పిలిచిన వారిని దీవించునని ఎరిగి, మీ సహోదర మరియు సహోదరీలకు సేవ చేయుటకు వచ్చు అవకాశములను కృతజ్ఞతా భావముతో మీరు అంగీకరిస్తున్నారా?

సేవ చేయుటకు మన బాధ్యతవహించు అవకాశముల యొక్క మన నిజమైన ఉద్దేశమును మనము కోల్పోమని నేను నమ్ముచున్నాను. ఆ ఉద్దేశము, ఆ నిత్య లక్ష్యము, ప్రభువు చేత చెప్పబడి గొప్ప వెలగల ముత్యములో కనుగొనబడినది అదియే: “మానవుని అమర్త్యత్వమును మరియు నిత్య జీవమును తెచ్చుట--ఇది నా కార్యము మరియు నా మహిమయై యున్నది.”1

యేసు క్రీస్తు యొక్క కడవరి-దిన పరిశుద్ధుల సంఘములోని సభ్యత్వము యొక్క ఉత్తరీయము ఓదార్పు యొక్క ముసుగు కాదు కానీ అది బాధ్యత యొక్క అంగీ అని మనము ఎల్లప్పడు దానిని జ్ఞాపకముంచుకొందుముగాక. మనలను మనము రక్షించుకొనుచూ అదనముగా, ఇతరులను దేవుని యొక్క సిలెస్టియల్ రాజ్యమునకు దారిచూపుట, మన కర్తవ్యము.

దేవునికి సేవ యొక్క మార్గమును సమ్మతితో నడుచుట ద్వారా, షేక్స్పియర్ కార్డినల్ వోల్‌సే యొక్క స్థానంలో మనము ఎన్నడు ఉండము. అతని రాజుకు జీవితాంతపు సేవ చేసిన తరువాత అతని అధికారము తొలగించబడింది, అతడు విచారముగా చింతించాడు:

నా రాజుకు సేవ చేసిన సగము ఉత్సాహముతో నా దేవునికి నేను సేవ చేసిన యెడల

ఈ వయస్సుయందు ఆయన నన్ను

నా శత్రువులకు నన్ను దిగంబరిగా వదిలివేసియుండడు. 2

పరలోకమునకు ఎటువంటి సేవ కావలెను? “ప్రభువునకు హృదయము మరియు సమ్మతియైన మనస్సు కావలెను; మరియు ఈ కడవరి దినములలో సీయోను దేశము యొక్క మేలును మంచిని సమ్మతిగల మరియు విధేయతగల వాడు తినును.”3

అధ్యక్షులు జాన్ టైలర్ (1808-87) యొక్క మాటలను నేను ఆలోచించినప్పడు నేను

నిదానిస్తాను: " మీ పిలుపులను మీరు నెరవేర్చని యెడల, మీ బాధ్యతను మీరు చేయుట వలన మీరు రక్షించియుండాల్సిన వారికోసం దేవుడు మిమ్మల్ని బాధ్యులుగా చేయును."4

మనుష్యుల మధ్య ఆయన పరిచర్య చేయుచుండగా, యేసు యొక్క జీవితము మంచితనము యొక్క ప్రకాశించే పరిశోధనా కాంతి వలె ఉండెను. "నేను మీ మధ్య ఉన్నాను ఏలయనగా అతడు సేవ చేయును,"5 యేసు తెలియజేయుదేమనగా ఆయన కుంటివారి యొక్క అవయవములకు బలమును, గ్రుడ్డివారి యొక్క కన్నులకు చూపును, చెవిటివారి యొక్క చెవులకు వినికిడిని, మరియు మరణించిన వారి యొక్క శరీరమునకు జీవము ఇచ్చెను.

మంచి సమరయుని యొక్క ఉపమానముతో, మన వలె మన పొరుగువారిని ప్రేమించమని బోధకుడు చెప్పెను.6 ధనికుడైన యౌవన పాలకుడికి ఆయన ఇచ్చిన సమాధానముతో, మన స్వార్థమును వదిలివేయమని ఆయన మనకు బోధించెను.7  5,000 సమూహమునకు ఆహారమిచ్చి, ఇతరుల అవసరములను చూడమని ఆయన మనకు బోధించెను.8 మరియు కొండమీద ప్రసంగముతో, దేవుని యొక్క రాజ్యమును మొదట వెదకుడని ఆయన మనకు బోధించెను.9

క్రొత్త ప్రపంచములో, పునరుత్థానము చెందిన ప్రభువు ప్రకటించెను, "నా సంఘములో మీరు చేయవలసిన విషయములను మీరు ఎరిగియున్నారు; ఏలయనగా నేను చేయగా మీరు చూచిన పనులను మీరు కూడ చేయవలెను; ఏలయనగా నేను చేయుట మీరు చూచిన దానిని కూడ మీరు చేయవలెను."10

"మేలు చేయుచు సంచరించిన . . . నజరేయుడైన యేసు"11యొక్క నీడలో మనము సేవ చేయునప్పుడు మనము ఇతరులను దీవించెదము. ఈ భూమిపై ఆయన బిడ్డలకు సేవ చేయునప్పుడు మనము పరలోకమందున్న తండ్రికి సేవ చేయుటలో ఆనందమును పొందులాగున  దేవుడు మనలను దీవించును.

వివరణలు

1. మోషైయా 1:39.
2. William Shakespeare, *King Henry the Eighth,* act 3, scene 2, lines 456–58.
3. సిద్ధాంతము మరియు నిబంధనలు 64:34.
4. *సంఘ అధ్యక్షుల యొక్క బోధనలు: జాన్ టైలర్* (2001), 164.
5. లూకా 22:27.
6. లూకా 10:30-37 చూడుము; మత్తయి 22:39 కూడా చూడుము.
7. మత్తయి 19:16-24; మార్కు 10:17-25; లూకా 18:18-25 చూడుము.
8. మత్తయి 14:15-21; మార్కు 6:31-44; లూకా 9:10-17; యోహాను 6:5-13 చూడుము.
9. మత్తయి 6:33 చూడుము.

10. 3 నీఫై 27:21.
11. అపోస్తుల కార్యములు 10:38.

ఈ సందేశము నుండి బోధనలు

“మన వంతు మనము చేసిన యెడల (ప్రభువు) మనము విఫలమగుటకు అనుమతించరు. మన స్వంత తలాంతులు మరియు సామర్ధ్యములను మించి ఆయన మనలను నెరవేర్చును. . . . ఇది ఒక మానవునికి వద్దకు వచ్చు  ఒక అందమైన అనుభవములు” (బోధించుట గొప్ప పిలుపు కాదు (1999), 20లో, ఎజ్రా టాఫ్ట్ బెన్సన్). మీరు లేక మీకు తెలిసిన వారిలో ఒకరు పొందిన అనుభవము అనగా ప్రభువు ఆమె లేక అతని తలాంతులను మరియు సామర్ధ్యములను నెరవేర్చు అనుభవమును పంచుకొనుటకు ఆలోచించుము. “సేవకు రక్షకుని యొక్క పిలుపు”నకు ప్రత్యుత్తరమిచ్చిన ఒక కుటుంబమును వారి స్వంత సానుకూల అనుభవములను పంచుకొనుటకు వారిని ఆహ్వానించుము.

దేవాలయములో సేవ చేయుట

బెంజమెన్ ఎ చే.

నాకు 17 సంవత్సరములు వచ్చినప్పడు, నేను నా భవిష్యత్తును గూర్చి తీవ్రముగా ఆలోచించసాగాను, మిషనుపై వెళ్ళుటకు మరియు మెల్కీసెదకు యాజకత్వము పొందుటకు సిద్ధపడుటకు నేను ఏమి చేయవలెనను దాని గూర్చి పరలోక తండ్రికి ప్రార్థన చేసాను. దేవాలయమునకు ఎక్కువ తరచుగా నేను వెళ్ళవలెనని నేను భావించాను ఎందువలననగా అది ప్రభువు యొక్క గృహము మరియు అక్కడ నా పరలోక తండ్రికి నేను మరి దగ్గరగా ఉండగలనని భావించగల స్థలము.

అందువలన ఒక సంవత్సరములో 1,000 బాప్తిస్మములు చేయవలెనని నేను ఒక లక్ష్యమునుంచాను.  ఈ లక్ష్యమును ఉంచాల్సిన అవసరమును నేను నిజముగా భావించాను; నేను చేయవలసినది ఇదేనా అని తెలుసుకొనుటకై నేను ఉపవాసము చేసాను. మన పరలోక తండ్రి నాకు జవాబిచ్చారు, మరియు నేను ప్రతీ శనివారము టేంపికో మెక్సికో దేవాలయమునకు వెళ్ళుట మొదలుపెట్టాను.

నేను 500 బాప్తీస్మములు చేసిన తరువాత, నా పూర్వీకులపై కుటుంబ చరిత్ర పరిశోధన చేయాలని నేను ఒక లక్ష్యముంచాను;  మరియు నేను పరిశోధన చేయుటకు ఎంతగా ఇష్టపడ్డానంటే నేను నిద్రపోలేకపోయాను ఏలయనగా నేను పేర్ల కొరకు వెతికితిని. నేను 50 పేర్లు మరియు నా కుటుంబ చరిత్ర గల ఎనిమిది వంశములను కనుగొన్నాను; వారందరి కొరకు దేవాలయపు పని చేయుటకు నేను సహాయపడ్డాను.

నేను 1,300 బాప్తీస్మములు చేయుటతో ముగించాను, మరియు సెమినరీ నుండి యోగ్యతా పత్రమును పొందాను, మెల్కీసెదకు యాజకత్వమును పొందాను, మరియు ఇప్పడు నేను ఒక పూర్తి-కాల మిషనరీగా సేవ చేయుచున్నాను, అది జీవితములో నా పెద్ద లక్ష్యములలో ఒకటైనది.

ఇతరుల కొరకు నేను ఏదైనా నేను చేయగలను

మనలో ప్రతీ ఒక్కరము ఇతరులకు సహాయము చేయుట కొరకు ఏదైనా చేయగలము. మనము ప్రతీ ఒక్కరిని ప్రేమించవలెను మరియు వారికి ఏ విధముగా సహాయపడవలెనో మనము నేర్చుకోవలెనని అధ్యక్షులైన మాన్‌సన్ బోధించారు.

మీ కుటుంబముతో రాత్రి భోజనం చేయుచుండగా, ఆ రోజున ఎవరికైననూ అతడు లేక ఆమె సేవచేసిన ఒక విషయము గూర్చి పంచుకొనమని ప్రతీ కుటుంబ సభ్యునకి సూచించుము. ప్రతీరోజు మీ దినచర్య పుస్తకములో మీ స్వంత సేవ అనుభవాలను వ్రాయుము.

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11. First Presidency Message, August 2012 యొక్క అనువాదము, Telugu. 10368 421

# దర్శించి బోధించు సందేశము, ఆగస్టు 2012

## అవసరమైన సమయములో చర్యను తీసుకొనుట

ఈ సందేశమును అధ్యయనము చేయుము, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము.

ఉపశమన సమాజపు ముద్ర

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

దర్శించు బోధకులుగా, మన ఉద్దేశములలో ఒకటి కుటుంబములను మరియు గృహములను బలపరచుటకు సహాయము చేయుట. "నాకు సమస్యలు ఉన్న యెడల, నా దర్శించు బోధకులు వారిని అడుగుటకు ఎదురు చూడకుండా సహాయము చేస్తారని నాకు తెలుసును" అని మనము దర్శించు సహోదరీలు చెప్పగలిగియుండాలి. సేవ చేయుటకు బదులుగా, మనము దర్శించు సహోదరీల యొక్క అవసరతలను ఎరిగియుండు బాధ్యతను మనము కలిగియున్నాము. మనము ప్రేరేపణను వెదకుచున్నప్పడు, మనము దర్శించుటకు నియమించబడిన ప్రతీ సహోదరీ యొక్క ఆత్మీయ మరియు ఐహిక అవసరతలకు ఏలాగు ప్రత్యుత్తరమివ్వవలెనో మనము ఎరుగుదుము. అప్పడు, మన సమయమును, నైపుణ్యములను, తలాంతులను, విశ్వాసము యొక్క ప్రార్థనలను, ఆత్మీయ మరియు భావావేశపూరిత ఆదరణను ఉపయోగిస్తూ, అస్వస్థతగల సమయములలో, మరణము, మరియు ఇతర ప్రత్యేక పరిస్థితిలలో కనికరముగల సేవ ఇచ్చుటకు మనము సహాయము చేయవచ్చును.1

దర్శించు బోధకుల నుండి వచ్చు నివేదికల సహాయము ద్వారా, ఉపశమన సమాజపు అధ్యక్షులు శారీరక లేక భావావేశ అస్వస్థతలు, అత్యవసరములు, జననములు, మరణములు, వైకల్యము, ఒంటరితనము, లేక ఇతర సమస్యల వలనప్రత్యేక అవసరతలు గల ఎవరినైనా గురించును ఉండిన వారిని గుర్తిస్తారు. అప్పడు ఉపశమన సమాజపు అధ్యక్షురాలు తాను కనుగొన్నవాటిని బిషప్పనకు నివేదించును. ఆయన ఆధ్వర్యములో, ఆమె సహాయమును సమన్వయించును.2

దర్శించు బోధకులుగా "సంతోషించుటకు . . .మనము గొప్ప హేతువు" కలిగియున్నాము ఎందుకనగా " ఇది మనకు ప్రసాదించబడింది, ఈ గొప్ప కార్యము తెచ్చుటకు దేవుని యొక్క చేతులలో మనము సాధనములుగా చేయబడియున్నాము" (అల్మా 26:1,3).

లేఖనముల నుండి

మత్తయి 22:37-40; లూకా 10:29-37; అల్మా 26:1-4; సిద్ధాంతము మరియు నిబంధనలు 82:18-19

మన చరిత్ర నుండి

సంఘము యొక్క తొలి సంవత్సరములలో, సభ్యత్వము చిన్నదియై మరియు కేంద్రీకృతమై ఉండెను. ఎవరైననూ అవసరతలలో ఉన్నప్పుడు సభ్యులు త్వరగా స్పందించేవారు. ఇప్పుడు మన సభ్యత్వము సుమారు 14 మిలియన్లు మరియు ఇది ప్రపంచమంతటా విస్తరించబడినది. ఆయన బిడ్డలందరకూ సహాయమును అందించుటకు ప్రభువు యొక్క ప్రణాళికలో దర్శించి బోధించుట ఒక భాగమై ఉన్నది.

"అవసరతలలో ఉన్న జనులకు దగ్గరగా ఉన్న వ్యక్తిగత సేవకుల ద్వారా అతిపెద్దదైన ప్రపంచములో అతిభిన్నమైన ఒకేఒక్క వ్యవస్థ సంఘము గుండా సహాయమును మరియు ఓదార్పును అందించుననని," ప్రథమ అధ్యక్షత్వములోని మొదటి సలహాదారులైన, అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చెప్పెను.

". . . ప్రతీ బిషప్పు మరియు ప్రతీ బ్రాంచి అధ్యక్షులు ఆధారపడుటకు ఉపశమన సమాజపు అధ్యక్షులను కలిగియున్నారు," ఆయన కొనసాగించెను. " ఆమెకు దర్శించు బోధకులు ఉన్నారు, ప్రతీ సహోదరి యొక్క అవసరతలు మరియు బాధలు వారు యెరుగుదురు. వారి ద్వారా, వ్యక్తుల మరియు కుటుంబముల యొక్క హృదయములను ఆమె యెరుగును. ఆమె వారి అవసరతలను తీర్చును మరియు బిషప్పునకు వ్యక్తులు మరియు కుటుంబములకు పోషణనిచ్చుటకు ఆయన పిలుపునకు ఆమె సహాయము చేయును."3

వివరణలు

1. *చేతి పుస్తకము*2 : *సంఘమును నిర్వహించుట* (2010), 9.5.1; 9.6.2  చూడుము.

2. *చేతి పుస్తకము* 2, 9.6.2 చూడుము.

3. *నా రాజ్యములోని కుమార్తెలు* లో, హెన్రీ బి. ఐరింగ్ : *ఉపశమన సమాజము యొక్క చరిత్ర మరియు కార్యము* (2011), 110.

ఎక్కువ సమాచారము కొరకు, reliefsociety.lds.org వెళ్ళుము.

నేనేమి చేయగలను?

1. ఇతరులను దీవించుటకు నా వరములు మరియు తలాంతులను నేను ఉపయోగించుచున్నానా?

2. అవసరములలో ఉన్నప్పుడు వారికి సహాయము చేయుటకు నేను సమ్మతించుచున్నానని నేను కావలి కాయుచున్న నా సహోదరీలకి తెలుసునా?

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11. Visiting Teaching Message, August 2012 యొక్క అనువాదము, Telugu. 10368 421